క్లుప్తంగా

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానా



డిచ్‌పల్లి: మండలంలోని నడిపల్లి జీపీ పరిధిలో వ్యాపారులు బహిరంగ ప్రదేశాల్లో చెత్త పడవేస్తున్నారని, అలా చేస్తే రూ.2వేలు జరిమానా విధిస్తామని పంచాయతీ కార్యదర్శి నిట్టు కిషన్ రావు హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం పంచాయతీ పరిధిలోని పలువురు వ్యాపారులకు నోటీసులు అందజేశారు. వ్యాపారులు చెత్తను జీపీ ట్రాక్టర్‌లో వేసి సిబ్బందికి సహకరించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

లక్ష్యాన్ని పూర్తిచేయాలి



ధర్పల్లి: వన మహోత్సవ కార్యక్రమ లక్ష్యాన్ని వందశాతం పూర్తిచేయాలని ఎంపీడీవో బాల కృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆయన ఈజీఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రతి గ్రామంలో నిర్దేశించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటాలని ఆదేశించారు. గ్రామాల్లో ఉపాధి పనులను గుర్తించాలని, కూలీలకు సకాలంలో కూలి అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏపీవో వినోద, సిబ్బంది ఉన్నారు.

మోపాల్ మండలంలో..



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలో వన మహోత్సవం కింద నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని ఎంపీడీవో రాములు నాయక్ సూచించారు. మండల కేంద్రంలోని తన కార్యాలయంలో ఆయన పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో సమావేశం ఏర్పాటుచేశారు. మండలంలో 1.15 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యం కాగా.. 80శాతం మొక్కలు నాటారని, మిగతా మొక్కలు సైతం వీలైనంత త్వరగా నాటాలని ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్యంపై కార్యదర్శులు ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. ఎంపీవో కిరణ్‌కుమార్, ఏపీఓ సునీత, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

పెన్షనర్ల నిర్బంధం సరికాదు



నిజామాబాద్‌నాగారం: హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద పెన్షనర్ల జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం తలపెట్టిన మౌన దీక్ష కార్యక్రమంలో పెన్షనర్లు పాల్గొనకుండా పోలీసులు అక్రమంగా నిర్బంధించడం సరికాదని తెలంగాణ ఆల్ పెన్షనర్స్–రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూదం మదన్మోహన్, డివిజన్ అధ్యక్షుడు శిర్ప హనుమాండ్లు, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, కోశాధికారి రాధాకృష్ణ పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌రావు, దత్తాత్రేయరావు, ఈవిల్ నారాయణ తదితరులను స్టేషన్లో కూర్చోబెట్టటం సరైనది కాదన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు



సిరికొండ: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రూ. లక్షన్నరలోపు రుణమాఫీ చేయడంతో మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు సంబురాలు చేసుకున్నారు. రైతు వేదికలో సీఎం రుణమాఫీ ప్రసంగాన్ని వీక్షించారు. అనంతరం టపాసులు కాల్చారు. పార్టీ మండలాధ్యక్షుడు రవి, ఎర్రన్న, మహిపాల్, జనార్దన్, రమేష్, ఆసిఫ్, సామేల్, శ్రీనివాస్, భాస్కర్‌రెడ్డి, దాను, రమేష్‌గౌడ్, లింబాద్రి పాల్గొన్నారు.

అధికారులను సస్పెండ్ చేయాలి



సిరికొండ: రైతుల రుణమాఫీ విషయంలో నిర్లక్ష్యం వహించిన సొసైటీ అధికారులను సస్పెండ్ చేయాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ డివిజన్ సహాయ కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం వారు మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయం ఎదుట సొసైటీ సీఈవో దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆయన మాట్లాడుతూ.. సొసైటీల్లో ధాన్యం కొనుగోళ్ల నుంచి, రుణాల వరకు అన్నీ అక్రమాలే అని తెలిపారు. అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలన్నారు. నాయకులు దామోదర్, సాయారెడ్డి, రమేష్, ఆశిష్, ప్రణీత్, రైతులు రాజన్న, పద్మ, రవి, భోజన్న ఉన్నారు.

ఎల్లమ్మ దయ అందరిపై ఉండాలి







వివేకానంద కాలనీలో బోనంతో మేయర్ నీతూకిరణ్.. శోభాయాత్రలో పాల్గొన్న మహిళలు

- మేయర్ దండు నీతూకిరణ్
- నగరంలో ఘనంగా బోనాల పండుగ

ఎల్లమ్మ దయ ప్రజలందరిపై ఉండాలని మేయర్ దండు నీతూకిరణ్ అన్నారు. వివేకానందకాలనీ ఎల్లమ్మ ఆలయం వద్ద కార్యసిద్ధి రేణుకమాత ఎల్లమ్మ సహిత మానసదేవి మందిరం చైర్మన్ గుజ్జ రాజేశ్వరి ఆధ్వర్యంలో ఆషాఢ మాసం మంగళవారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేయర్ హాజరై, బోనం ఎత్తుకున్నారు. ఊరేగింపుగా వెళ్లి, అమ్మవారికి బోనాలు సమర్పించి, పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. ఎల్లమ్మ దయ ప్రజలందరిపై ఉండి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. గుజ్జ రాజేశ్వరి మాట్లాడుతూ.. తెలంగాణ పండుగల్లో బోనాల పండుగ ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. రేణుకమాత ఆలయానికి ఒక ప్రత్యేకత ఉందన్నారు. ఇక్కడ మానసాదేవి పుట్ట స్వయంభూ పురాతనంగా ఉన్నటువంటిదని, అమ్మవారి వద్ద కోరిన కోర్కెలు నెరవేరుతున్నాయన్నారు. ఈ సందర్భంగా మహిళలకు చీరలు గాజులు, పసుపు, కుంకుమ అందజేశారు.అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలను భక్తిశ్రద్ధలతో సమర్పించారు.సరస్వతీ గంగమణి, మనస్విని, చంద్రకళ, లక్ష్మీ, పల్లవి సవిత కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు. అలాగే కసాబ్ గల్లీలోనూ బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. –నిజామాబాద్‌నాగారం/ సాక్షి స్టాఫ్‌ఫొటోగ్రాఫర్, నిజామాబాద్



కసాబ్ గల్లీలో బోనాలతో ఊరేగింపు నిర్వహిస్తున్న మహిళలు



ఊరేగింపులో దప్పుచప్పుళ్లతో మహిళ విన్యాసం

ఎప్పుడు కూలుతుందో.. ఏమో?

- శిథిలావస్థలో రూరల్ ఎంపీడీవో ఆఫీస్
- బిక్కుబిక్కుమంటూ సిబ్బంది విధులు
- పట్టించుకోని అధికారులు





శిథిలావస్థకు చేరిన నగరంలోని ఎంపీడీవో కార్యాలయం.. గోడలపై పెరిగిన మొక్కలు

నిజామాబాద్ రూరల్: జిల్లాకేంద్రంలోని రూరల్ మండల ప్రజా పరిషత్ అధికార భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు భవనం మొత్తం ఊరుస్తుండటంతో ఎప్పుడు కూలుతుందో.. ఏమో అంటు కార్యాలయ సిబ్బంది భయం భయంగా విధులు నిర్వహిస్తున్నారు. అయినా నూతన భవనం నిర్మించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించడంపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

కనీస సౌకర్యాలు కరువు..

గతంలో ఉన్న పరిషత్ కార్యాలయం పాత కలెక్టర్ కార్యాలయం ముందు ఉండేది. అది పురాతనమైంది కావడంతో దాన్ని కూల్చివేసి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం వెనుక ఉన్న భవనంను మండల పరిషత్ అధికారులకు అప్పగించారు. ఈ భవనం కూడా పాతది అవడంతో వరుసగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో భవనం గోడలు మొత్తం నీటి పదన వచ్చి భయంకరంగా తయారయింది. మండల పరిషత్ కార్యాలయానికి 19 గ్రామాల కార్యదర్శులు, గ్రామాలకు చెందిన వివిధ అధికారులు ఎంపీపీ జెడ్పీటీసీలు వస్తూపోతూ ఉంటారు. అలాగే ప్రతి మూడు నెలలకు ఒకసారి మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహిస్తారు. కానీ భవనం శిథిలావస్థకు చేరడంతో సర్వ సభ్యసమావేశం జిల్లా పరిషత్‌కు అనుసందానంగా ఉన్న భవనంలో నిర్వహిస్తున్నారు. ప్రస్తుత భవనంలో నీటి సరఫరా వ్యవస్థ, వాష్‌రూంలు అధ్వానంగా ఉండటంతో సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ తోపాటు అన్ని కార్యాలయాలు నూతనంగా నిర్మింపబడ్డాయి. కానీ రూరల్ మండలంలో మాత్రం తహసీల్దార్, రూరల్ పోలీస్ స్టేషన్, ఇంకా అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. వీటికి కూడా శాశ్వత పరిష్కారం లేకపోవడం గమనార్హం. ఇప్పటికైనా అధికారులు స్పందించి నూతనంగా రూరల్ మండలానికి మండల పరిషత్ కార్యాలయాన్ని నిర్మించాలని అధికారులు పేర్కొంటున్నారు.

'స్థానిక' ఎన్నికల్లో సత్తా చాటాలి



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

సిరికొండ: త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని బీజేపీ జిల్లా కార్యదర్శి నాగులపల్లి రాజేశ్వర్ పార్టీ శ్రేణులకు సూచించారు. మండల కేంద్రంలో మంగళవారం పార్టీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. మెజార్టీ స్థానాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ కైవసం చేసుకోవాలని తెలిపారు. పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని కోరారు. పార్టీ మండలాధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రుమాండ్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి నక్క రాజేశ్వర్, ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామస్వామి, బీజేవైయం మండలాధ్యక్షుడు రంజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎస్సీ డిక్లరేషన్ అమలు చేయాలి



సుభాష్‌నగర్: కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బీఆర్ శివప్రసాద్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని నిఖిల్‌సాయి చౌరస్తాలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా బీఆర్ శివప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడిచినా ఇంతవరకూ దళితుల సంక్షేమానికి ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకుంటే రాబోయే రోజుల్లో పెద్దఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. నాయకులు న్యాలం రాజు, పోతన్‌కర్ లక్ష్మీనారాయణ, సందీప్, సాయికుమార్, కిషోర్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

15నుంచి హెల్మెట్ తప్పనిసరి

మోపాల్(నిజామాబాద్‌రూరల్): ఆగస్టు 15నుంచి ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని ఎస్ఐ గంగాధర్ సూచించారు. మండలకేంద్రంలో మంగళవారం పోలీసులు వాహనాలు తనిఖీ చేశారు. నిబంధనలు పాటించని వాహనదారులపై కేసులు నమోదు చేశారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. వాహనదారులు తప్పకుండా వాహనానికి సంబంధించిన ధ్రువపత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఏఎస్సైలు రమేష్ బాబు, రామరాజు, కానిస్టేబుళ్లు ఉన్నారు.

సంక్షిప్తం

శిశుగృహ తనిఖీ



నిజామాబాద్‌నాగారం: నగరంలోని శిశుగృహను మంగళవారం ట్రెయినీ ఐఏఎస్ సంకేత్ తనిఖీ చేశారు. బాలరక్షభవన్, చిల్డ్రన్‌హోమ్‌లను పరిశీలించి, సేవల వివరాలు తెలుసుకున్నారు. జిల్లా సంక్షేమాధికారి రసూల్‌బీ, బాలరక్షభవన్ కోఆర్డినేటర్ విజయలక్ష్మీ, సూపరింటెండెంట్ ఇంద్ర ఉన్నారు.

సెమినార్‌ను జయప్రదం చేయండి

నిజామాబాద్‌నాగారం: మధ్యతరగతి వర్గంపై కేంద్ర బడ్జెట్ ఎలాంటి ప్రభావం చూపించనున్నదో తెలిపేందుకు బుధవారం ఉదయం 11 గంటలకు నాందేవ్‌వాడలోని మల్లు స్వరాజ్యం మెమోరియల్ ట్రస్ట్ భవన్‌లో సెమినార్ నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ కే రామ్మోహరావు ఒక ప్రకటనలో తెలిపారు. మధ్య తరగతి వారు సెమినార్‌కు హాజరుకావాలన్నారు.

పేదలకు అన్నదానం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని పలు ప్రాంతాల్లో పేదలకు మంగళవారం లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు జన్మదినం సందర్భంగా క్లబ్ సభ్యులు భోజన పొట్లాలను పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షుడు అబ్బాయి లింబాద్రి, రవీందర్‌గుప్తా, రాఘవేంద్రబాబు, శివలింగం, గురుప్రసాద్, కరిపె రవీందర్, సత్యనారాయణ, శంకర్, రవి ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో తిథి భోజనం ప్రారంభం



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు మధ్యాహ్న భోజనంలో మంగళవారం నుంచి తిథి భోజనం ప్రారంభమైంది. బోర్గాం(పి) పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీనివాస్ విద్యార్థులకు అరటిపండ్లు అందజేశారు. సిర్‌పూర్‌లో విద్యార్థులకు గట్టి పప్పు, కూర, సాంబారు, స్వీటు ఏర్పాటుచేశారు. మోపాల్‌లో వీడీసీ సహకారంతో విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించారు. హెచ్‌ఎంలు శంకర్, సత్యనారాయణ, గోవింద్, రఘు, వీడీసీ ప్రతినిధులు గ్యాదె జనార్దన్, శేఖర్, గంగారాం, పంచాయతీ కార్యదర్శి మధుసూదన్‌రెడి పాల్గొన్నారు.

సిరికొండ మండలంలో..

సిరికొండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు తిథి భోజనం ప్రారంభించారు. ముంబైకి చెందిన సంఘ శ్రీనివాస్ అనే వస్త్ర వ్యాపారి విద్యార్థులకు నమ్కిన్స్, స్వీట్లు అందజేశారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు కృష్ణ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బదిలీ



నిజామాబాద్‌రూరల్: మండలంలోని సారంగాపూర్ ప్రాథమిక పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులు బదిలీ అయ్యారు. ఈసందర్భంగా మంగళవారం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బదిలీ అయిన టీచర్లు అనుపమ, మంజులత, పద్మజను సన్మానించారు. హెచ్‌ఎం జేయలత, గ్రామపెద్దలు హన్మంత్, శ్రీనివాస్‌గౌడ్, సుదర్శన్, వెంకటి, అంజి, నర్సయ్య, ఆశోక్ పాల్గొన్నారు.

శిరీషపై సస్పెన్షన్ ఎత్తేయాలి

మోపాల్(నిజామాబాద్‌రూరల్): ఖమ్మం జిల్లా కల్లూరు మండలం పేరువంచ బడి ఉపాధ్యాయురాలు శిరీషపై సస్పెన్షన్‌ను ఎత్తేయాలని మండలకేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం వారు మధ్యాహ్న భోజన సమయంలో నిరసన తెలియజేశారు. రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బట్టు కృష్ణారెడ్డి, రుద్రంగి ప్రవీణ్‌కుమార్, హెచ్‌ఎం గోవింద్ పాల్గొన్నారు.

రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేయాలి



డిచ్‌పల్లి/సిరికొండ: రైతులందరికీ రూ. 2లక్షల రుణమాఫీ వర్తింపజేయాలనిబీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పాట్కారి తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం డిచ్‌పల్లి తహసీల్ కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులు ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో రూ.2లక్షల రుణమాఫీ ఏకకాలంలో అమలు చేస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి వాగ్దానాన్ని నిలబెట్టుకోలేదని విమర్శించారు. కౌలు రైతులకు కూడా రూ.2లక్షల రుణమాఫీ వర్తింప జేయాలని డిమాండ్ చేశారు. రైతుబీమా, రైతు భరోసా వెంటనే అమలు చేయాలన్నారు. నాయకులు లక్ష్మణ్, చిటికెల సుదర్శన్‌రెడ్డి, విఠల్,సాయిబాబా, నర్సయ్య, రాములు ఉన్నారు. సిరికొండ మండల కేంద్రంలోనూ బీజేపీ నాయకులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు నక్క రాజేశ్వర్, శ్రీనివాస్, రామస్వామి, బాబురావు,రంజిత్‌రెడ్డి,శ్రావణ్‌రెడ్డి, మురళి, శంకర్,సతీష్, లింబాగౌడ్ పాల్గొన్నారు.

నేటి చిత్రం..



గాయత్రినగర్‌లో రోడ్లపై నిలిచిన వర్షపునీరు

నీటి కుంటను తలపిస్తున్న రోడ్డు

నగరంలోని గాయత్రినగర్ అంతర్గత రోడ్లు నీటి కుంటలను తలపిస్తున్నాయి. చిన్నపాటి వర్షానికే రోడ్లపై గుంతలు ఏర్పడి నీరు నిలిచి ఉంటుంది. దీంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్డును బాగుచేయించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

–సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

కనీస వేతనం రూ.19,500 ఇవ్వాలి



మున్సిపల్ కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులు

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఔట్ సోర్సింగ్ కార్మికులకు జీవో నెంబర్.60 ప్రకారం కనీసవేతనం రూ. 19,500 అందించాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు దండి వెంకట్, కార్మికులు డిమాండ్ చేశారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన స్పందించడం లేదని రూ. 16,500 అమలు చేస్తున్నారన్నారు. దీంతో మంగళవారం ఆయన కార్మికులతో కలిసి సమ్మె నోటీసును మున్సిపల్ కమిషనర్ మంద మకరందుకు అందజేశారు. వెంకట్ మాట్లాడుతూ.. ఈ సమ్మె నోటీస్ ఇచ్చిన 15 రోజులలోపు కార్మికులకు కనీస వేతనం రూ.19,500 అమలు చేస్తున్నట్లు ప్రకటించాలని, లేదంటే ఆగస్టు మొదటి వారంలో ఎప్పుడైనా కార్మికులు సమ్మెలోకి వెళుతారని పేర్కొన్నారు.

ఘనంగా తీజ్ వేడుకలు



జక్రాన్‌పల్లి: మండలంలోని నల్లగుట్ట తండాలో మంగళవారం గిరిజనులు తీజ్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. తండాలో పెళ్లికాని యువతులు మొలకెత్తిన గోధుమ విత్తనాలను ఓ బుట్టలో పెట్టుకుని, ఊరేగింపుగా చెరువు వద్దకు వెళ్లి నిమజ్జనం చేశారు. గిరిజన పెద్దలు సంతోష్ నాయక్, మోహన్ నాయక్, మున్యా నాయక్, దుబాయ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

వంజరి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

సుభాష్‌నగర్: కాంగ్రెస్ ప్రభుత్వం వంజరి కులస్తులను చిన్నచూపు చూస్తోందని, వెంటనే వంజరి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఎస్టీ రిజర్వేషన్ రిసోలింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతన్‌కర్ లక్ష్మీ నారాయణ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర వంజరి సంఘం కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వంజరులను ఎస్టీల్లో చేర్పించాలని, వంజరి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వంజరి హక్కులను కాపాడి న్యాయం చేయాలన్నారు. లేకుంటే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని తెలిపారు. రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కాలేరు విశ్వనాథం, నాయకులు ముస్కెరి రవీందర్, మాస్టర్ శంకర్, కరిపె సత్యం, బానకర్ కృష్ణాజీ, కరిపె మధుసూదన్, ఆమంద్ విజయ్, టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	160
	(కిలోకు)	లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	72,100	వెండి (కిలో)	87,000
22 క్యారెట్స్	66,507	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	24	50	గాజరుగడ్డ	35	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	40	60
జీరకాయ	50	75	దోసకాయ	20	40
దొండకాయ	25	50	ఆలుగడ్డ	30	50
జిర్నికాయ	70	100	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిపువ్వు	30	50
వంకాయ	40	60	బీట్‌రూట్	30	50
పాలకూర	50	75	కరివేపాకు	40	60
మెంతికూర	60	80	చామగడ్డ	40	60
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	90	చిక్కుడుకాయ	50	80
క్యాప్సికం	50	75			

– సుభాష్‌నగర్

సమాచారం..

నేడు నగరంలో కరెంట్ కోత

నిజామాబాద్‌నాగారం: నగరంలో విద్యుత్ మరమ్మతుల కారణంగా బుధవారం డీ–3సెక్షన్(దుబ్బ) ప్రాంతంలో కరెంట్ కోత విధిస్తున్నట్లు టౌన్–2 ఏడీఈ తోట రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభాత్ టాకీస్–1 ఫీడర్‌లో 11కేవీ ఏబీ స్విచ్ అమర్చనుండటంతో దుబ్బ ప్రాంతం, అంబేద్కర్‌కాలనీ, సంజీవయ్యకాలనీ, పవన్‌నగర్, ఆదర్శనగర్ ప్రాంతాల్లో ఉదయం 10గంటల నుంచి 12.30 వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందన్నారు. అలాగే 2ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సంజీవయ్య కాలనీ, దుబ్బ ఏరియా, అంబేద్కర్ కాలనీ, శివాజీ చౌక్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	రాయన్ (తెలుగు) - 10.45 1.35 4.30 7.25 10.20
స్క్రీన్-2	కల్కి 2898 2డీ (తెలుగు) - 4.15 10.20 డెడ్‌పూల్-3డీ(తెలుగు) - 1.40, 7.30
స్క్రీన్-3	డెడ్‌పూల్ - 3డీ (తెలుగు) - 10.40 10.40, డెడ్‌పూల్ - 3డీ (ఇంగ్లీష్) - 4.45 కల్కి-2898 2డీ(తెలుగు) -1.20 7.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	డెడ్‌పూల్-3డీ(తెలుగు)-11.15,1.15 డెడ్‌పూల్-3డీ(ఇంగ్లీష్)-4.15,7.15, 10.15
స్క్రీన్-2	కల్కి 2898 ఏడీ(తెలుగు)- 11.20 6.15 రాయన్(తెలుగు)- 3.05 10.00
స్క్రీన్-3	బాడ్ న్యూజ్ (హిందీ)-10.00,4.15, 10.30 పురుషోత్తముడు(తెలుగు)- 1.05,7.20
స్క్రీన్ -4	రామ్ ఎన్ఆర్ఐ(తెలుగు)-10.10 గల్లీ గ్యాంగ్‌స్టార్స్(తెలుగు)- 1.00 ట్విస్టర్స్(ఇంగ్లీష్)-4.20 రాయన్(తెలుగు)- 7.10 పురుషోత్తముడు(తెలుగు)-10.20
దేవి	రాయన్ (తెలుగు)
నటరాజ్	డెడ్‌పూల్ (తెలుగు)
విజయ్	కల్కి-2898 ఏడీ(తెలుగు)